మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం

- కలెక్టర్ పమేలా సత్పతి
- ఎంఈవోలతో సమీక్షా సమావేశం

కమాన్‌చౌరస్తా, జనవరి 18: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అన్ని రకాల సౌకర్యాలు సమకూరుస్తామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం మండల విద్యాధికారులు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాఠశాలలు, హాస్టళ్లను విద్యాశాఖ అధికారులు తరచుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. చిన్నచిన్న మరమ్మతులను ఎప్పటికప్పుడు చేయిస్తూ విద్యార్థులు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. హాస్టళ్లను తనిఖీ చేస్తూ తనిఖీ రిపోర్ట్ ప్రతినెలా సమర్పించాలన్నారు. శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ సూచనలతో ఎకో క్లబ్, కాన్సియస్ క్లబ్, ప్రహరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలతో క్యాలెండర్ రూపొందించాలని సూచించారు. స్నేహితతో భాగంగా విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, కెరీయర్ ఆప్షన్స్‌పై అవగాహన కల్పించాలన్నారు. జెన్య ఫౌండేషన్ అందించిన సైన్స్ కిట్లను విద్యార్థులకు నేర్పించాలన్నారు. ప్రతి ఎంఈవో పాఠశాలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించాలని సూచించారు. హెచ్‌ఎంల నుంచి నివేదిక తెప్పించుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. బడి బయట ఉన్న చిన్నారుల వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన కార్యక్రమాల ప్రగతిని చర్చించారు. సమావేశంలో శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్‌రెడ్డి, సమగ్ర శిక్షా కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, బీసీ సంక్షేమశాఖ అధికారి అనిల్ ప్రకాశ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కృష్ణస్వామి, ఎంఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

విద్యార్థికి అభినందన

పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థిని మామిండ్ల చెగువీర (తొమ్మిదో తరగతి) ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చూపి, నేషనల్ ఇన్‌స్పైర్ మానక్ సైన్స్ అవార్డు ఎగ్జిబిషన్‌కు ఎంపికైంది. శనివారం విద్యార్థినిని కలెక్టరేట్‌లో కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఇక్కడ హన్మంతరావు, లలిత్‌మోహన్ సాహు, గోపీకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

ధాన్యం మిల్లింగ్ చేయాలి

కరీంనగర్ రూరల్, జనవరి 18: రైస్ మిల్లులో ఈ నెల 20 నుంచి సీఎంఆర్ కోసం సన్నరకం ధాన్యం మిల్లింగ్ ప్రారంభించాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జీ నర్సింగరావు సూచించారు. శనివారం మొగ్దుంపూర్‌లోని రెండో రైస్ మిల్లులను ఆయన తనిఖీ చేశారు. వానకాలంలో సీఎంఆర్ కింద ఆయా మిల్లులకు కేటాయించిన దొడ్డు సన్నరకం ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం నుంచి సన్నరకం ధాన్యం మిల్లింగ్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైస్‌మిల్లర్లు ఎస్ వెంకటేశ్వర్లు, మల్లారెడ్డికి సూచించారు. ఇక్కడ సివిల్ సప్లయి డీటీ సురేందర్, ఇన్‌స్పెక్టర్ మధు, ఏఎస్‌వో బుచ్చిబాబు ఉన్నారు.

అంగారికను అద్భుతంగా సుందరీకరిస్తాం

తిమ్మాపూర్, జనవరి18: రామకృష్ణకాలనీలో ఏర్పాటు చేసిన అంగారిక టౌన్‌షిప్‌ను అద్భుతంగా సుందరీకరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్, సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, అధికారులతో కలిసి శనివారం ఆయన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇక్కడ నాయకులు సుదగోని లక్ష్మీనారాయణగౌడ్, మోరపల్లి రమణారెడ్డి, దావు సంపత్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, మాచర్ల అంజయ్య, పోలు రాము, బుధారపు శ్రీనివాస్, శ్రీనివాస్, సాధిక్ ఉన్నారు.

రాళ్లు.. రప్పలే దిక్కు

తిమ్మాపూర్, జనవరి 18: అంగారిక టౌన్‌షిప్ పై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ చూపి నుడా నుంచి ₹2కోట్లు మంజూరు చేయించారు. సీసీ లైట్లు, రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులను చేయిస్తున్నారు. శనివారం ఉదయం ఆయన పనులను పరిశీలించి అధికారులు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. సాయంత్రం వేళలో గులకరాళ్లను తెచ్చి రోడ్డు పనులను ఉపయోగిస్తున్నారు. మంచి మట్టిని పోయాల్సిన కాంట్రాక్టర్.. రాళ్లురప్పలతో నింపేస్తున్నారు. ఆఫీసర్లు చూపించిన చోటునుంచే మట్టి తెస్తున్నామని అక్కడ పని చేస్తున్న పర్యవేక్షకుడు చెప్పడం కొసమెరుపు.

ట్రాక్టర్ ద్వారా పోస్తున్న గులకరాళ్లు

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Panjala Sarojana, W/o: Ravindar, Age: 47 years, Occ: House hold, R/o: H.No. 1-40, Chelpur village Huzurabad mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Chelpur village, a tin sheet roof house bearing number 1-91, total to an extent of 162.62 Square yards its equivalent to an extent of 135.95 Square meters, in which a constructed tin sheet roof house was to an extent of 605.62 Square feet's, and open place to an extent of 95.33 Square yards, within the boundaries

North: Gally,
South: House of Myakam Saraiah and Plot of Bangaru Umesh
East: GP Road and Plot of Bangaru Umesh,
West: House of Myakam Shekaraiah

is situated at Chelpur village Huzurabad mandal of Karimnagar dist

Date: 19-01-2025

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.

No Brokers. 9553973999 / 6303049720.

NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

మన్నెంపల్లి గండికి.. మట్టే దిక్కు

- శాశ్వత మరమ్మతులు కరువు
- ఇప్పటికే నాలుగుసార్లు గండి పూడ్చివేత
- నీళ్లు వదిలిన అధికారులు
- భయాందోళనలో గ్రామస్తులు

మన్నెంపల్లి గ్రామంలో మట్టితో పూడ్చిన కాలువ గండి

తిమ్మాపూర్, జనవరి 18: సాగు నీళ్లు వస్తున్నాయంటే ఎక్కడైనా ప్రజలు, గ్రామస్తులు సంతోషిస్తారు. కానీ ఆ గ్రామ ప్రజలు సమీపాన కాలువలోకి నీళ్లు వస్తున్నాయంటే భయపడిపోతున్నారు. ఎప్పుడు కాలువ తెగుతుందో.. ఏ అర్ధరాత్రి ఇంటిలోకి నీళ్లు వస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. మన్నెంపల్లి గ్రామంలో కాలువకు ఇటీవల గండిపడగా, గ్రామస్తులు రెండురోజుల పాటు తీవ్ర ఇబ్బందిపడ్డారు. గ్రామంలోని సుమారు 50ఇండ్ల వరకు వరదకు ప్రభావితం కాగా, ప్రజలు తిండి, నిద్ర లేకుండా గడిపారు. అయితే గండిపడిన ప్రాంతంలో అధికారులు మళ్లీ మట్టిపోసి నామమాత్రపు మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకోవడంతో గ్రామస్తులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ శనివారం ఉదయం నీటిని వదలగా, ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

శాశ్వత మరమ్మతులేవీ..?

తోటపల్లి రిజర్వాయర్ నుంచి వచ్చే ప్రధాన కాలువ నుంచి డీ 4 ఉప కాలువ చిగురుమామిడి మండలం పీచుపల్లి వద్ద విడిపోయి మన్నెంపల్లి మీదుగా మానకొండూర్ మండలంలోని పలు గ్రామాలకు సాగునీటిని అందిస్తుంది. అయితే ఈ కాలువ 2019 నుంచి ఇప్పటి వరకు ఇటీవల గండి పడిన సమీప ప్రాంతాల్లో నాలుగుసార్లు తెగిపోగా, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రతిసారి ఇరిగేషన్ అధికారులు సందర్శించి సంచుల్లో మట్టి, ఇసుక నింపి ఆన కట్టగా వేసి మట్టి పోసి నామమాత్రపు పనులే చేస్తున్నారు. మళ్లీ నీళ్లు రావడం, మళ్లీ తెగడం మామూలై పోయింది. ఇలా తరుచూ జరుగుతున్నా.. శాశ్వత పరిష్కారానికి మాత్రం అధికారులు పూనుకోవడం లేదు. కాలువకు ఇరువైపులా కాంక్రీట్ వాల్ వేస్తేనే మళ్లీ గండి పడే అవకాశం ఉండదని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే శాశ్వత మరమ్మతులు లేకుండానే శనివారం సాయంత్రం నీటిని విడుదల చేయడంతో ఆదివారం ఉదయం కల్లా నీళ్లు వచ్చే అవకాశం ఉండగా, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గండి పడిన ప్రదేశంతో పాటు ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాల్లో సీసీ కాంక్రీట్ లైనింగ్, గోడల నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక పంపామని ఈఈ పెద్ది రమేశ్ తెలిపారు. ప్రస్తుతం రైతులకు నీటిని అందించాలనే ఉద్దేశంతో తాత్కాలిక మరమ్మతులు చేశామన్నారు.

ఇంకెన్నాళ్లో తిప్పలు

– పొన్నం అనిల్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్

ఇప్పటికే నాలుగు సార్లు కాలువ తెగి మా ఊరు ఆగమైంది. కాలువ తెగినప్పుడల్లా తాత్కాలిక మరమ్మతులే చేస్తున్నరు. మా గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నరు. గండి పడినప్పుడు తిండితిప్పలు లేకుండా గడుపుతున్నరు. అధికారులు నివేదిక పంపాం.. నిధులు వస్తే చేస్తాం అంటున్నరు గానీ.. ఇంకెప్పుడు చేస్తరు. ఈ కాలువతో మాకు ఇంకెన్నాళ్లు తిప్పలు.

డివిజన్ల అభివృద్ధికి ప్యాకేజీ కేటాయించాలి

కార్పొరేషన్, జనవరి 18: నగరపాలక సంస్థలో విలీనం అవుతున్న గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేయాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుందని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. శనివారం 9వ డివిజన్‌లో ₹26 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కోతిరాంపూర్, అల్కపురి, ఆటోనగర్‌లో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా కొత్తపల్లి మున్సిపాలిటీతోపాటు ఐదు గ్రామాలను కలుపడంతో కార్పొరేషన్ పరిధి దాదాపు 160 కిలోమీటర్ల విస్తీర్ణానికి పెరుగుతుందన్నారు. నగరపాలక సంస్థలో నిధుల కొరత ఉందని, గతంలోని స్మార్ట్‌సిటీ నిధులు రూ వెయ్యి కోట్లతో చాలా డివిజన్లలో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. నగర అభివృద్ధి కోసం కాంగ్రెస్ సర్కారు గత ప్రభుత్వం మాదిరిగా ఏటా ₹100కోట్లు విడుదల చేయాలన్నారు. గతంలో విలీనం చేసిన గ్రామాల డివిజన్లకు.. ప్రస్తుతం విలీనం చేయబోతున్న గ్రామాల డివిజన్ల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రతి నిత్యం పరితపిస్తూ.. తమ పాలకవర్గం పని చేసిందని తెలిపారు. ప్రతి రోజూ ప్రజలకు తాగునీరు అందిస్తున్న ఏకైక నగరం కరీంనగర్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఇక్కడ కార్పొరేటర్ ఐలేందర్, డీఈఓ ప్రకాశ్, అయూబ్‌ఖాన్, ఏఈ గట్టు స్వామి ఉన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

24 గంటల మంచినీటి సరఫరా ప్రారంభం

నగరంలోని హౌసింగ్‌బోర్డు రిజర్వాయర్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద 24 గంటల మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ఈ నెల 24న కేంద్ర మంత్రులు ప్రారంభించనున్నట్లు నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. శనివారం నగరంలో మల్టీపర్పస్ పార్క్, స్పోర్ట్స్ కమర్షియల్ కాంప్లెక్స్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణంతో ఆనందం పంచేవిధంగా ₹13 కోట్లతో మల్టీపర్పస్ పార్క్‌ను సుందరీకరించామని తెలిపారు. ఇక్కడ ఈఈ యాదగిరి, డీఈ అయూబ్‌ఖాన్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు మంత్రి భూమిపూజ

చిగురుమామిడి, జనవరి18: మండల కేంద్రంతోపాటు నవాబ్‌పేట, కొండాపూర్, సుందరగిరి, రామంచ (నర్సింహులపల్లి) గ్రామాల్లో అంగన్‌వాడీ భవనం, సీసీ రోడ్లు, మురుగు కాలువలు, బీటీ రోడ్ల నిర్మాణాలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం శంకుస్థాపనలు చేశారు. ఇక్కడ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఏఎంసీ చైర్మన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, తహసీల్దార్ ముద్దసాని రమేశ్, ఎంపీడీవో మధుసూదన్, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, జిల్లా నాయకులు చిట్టిమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, పోలు స్వప్న, కోనేటి రాములు, శ్రీ మూర్తి రమేశ్, సుద్దాల ప్రవీణ్, పూల లచ్చిరెడ్డి, అందె పరశురాములు ఉన్నారు.

పరీక్ష ఫీజు చెల్లించాలి

కమాన్‌చౌరస్తా, జనవరి 18: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో బీజీ, ఎంబీఏ, ఎంసీఏ పరీక్షల ఫీజు ఈ నెల 28లోగా, ఆన్‌లైన్ ద్వారా 30లోగా చెల్లించాలని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీ రంగ ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అపరాధ రుసుం ₹300తో ఈ నెల 31లోగా చెల్లించే అవకాశం ఉందన్నారు.

మాజీ ఎమ్మెల్సీ పరామర్శ

కార్పొరేషన్, జనవరి 18: కరీంనగర్ మాజీ కార్పొరేటర్ లంక రవీందర్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను శనివారం మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్, నయీం పరామర్శించారు. అధైర్యపడొద్దు.. అన్నివిధాలా పార్టీ అండగా ఉంటుందని బాధిత కుటుంబ సభ్యులకు వారు భరోసానిచ్చారు.

పెండింగ్ వేతనాలు ఇప్పించండి

విద్యానగర్, జనవరి 18: ప్రభుత్వ దవాఖానలో శానిటేషన్, పెషేంట్‌కేర్, సెక్యూరిటీ గార్డు కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కరీంనగర్ దవాఖాన ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేసి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం దవాఖాన వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు బండారి శేఖర్ మాట్లాడుతూ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కరీంనగర్ జిల్లా ప్రభుత్వ దవాఖాన కార్మికులకు రెండు నెలలుగా జీతాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దవాఖానలో 542 బెడ్లకు బిల్లు రావాల్సి ఉండగా, కేవలం 330 బెడ్లకు మాత్రమే బిల్లులు వస్తున్నాయని మండిపడ్డారు. ఈ సమస్యపై ఐదు నెలలు క్రితం సమ్మె చేయగా, పరిష్కారం చూపుతానని సూపరింటెండెంట్ హామీ ఇచ్చి.. మాట తప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేదంటే కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ యూనియన్ అధ్యక్షుడు పీ అరుణ్, నాయకులు ఎస్ రాజు, శంకరమ్మ, అలీమ్, అంజలి, మమతా, మల్లేశం, నర్సింగం, విజయ, లత తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

తెలంగాణచౌక్, జనవరి18: రాజకీయాల్లో నూతన అధ్యాయనికి నాందిపలికిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని సంఘ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కమిటీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేటితరం ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు. ఇక్కడ నాయకులు దీపక్ బాబు, స్వామి రెడ్డి, తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ సెంట్రల్ ప్రెసిడెంట్ ఎంపీ వజీర్

ముకరంపుర, జనవరి 18: విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులతో పాటు అర్టిజన్ల సమస్యల పరిష్కారానికి తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్-1535 నిరంతరం కృషి చేస్తున్నదని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ముస్లిం మైనార్టీ అసోసియేషన్ (టీఈఈఎంఎంఏ) కరీంనగర్ రీజినల్ సెక్రటరీ ఎండీ జమీరుద్దీన్ సిద్దిఖీ పేర్కొన్నారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో శనివారం నిర్వహించిన తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్-1535 కరీంనగర్ రీజినల్ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా, హాజరై మాట్లాడారు. అన్ని యూనియన్లకు భిన్నంగా తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూ నియన్-1535 ఓఅండ్ఎం స్టాఫ్‌తో పాటు అర్టిజన్లకు అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. యూనియన్ సెంట్రల్ ప్రెసిడెంట్, సెక్రటరీ ఎంపీ వజీర్, డీ రాధాకృష్ణ, యూనియన్ ట్రాన్స్ కో ప్రెసిడెంట్ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ యూనియన్ కరీంనగర్ రీజియన్ ఏర్పాటు ద్వారా ఉద్యోగులు, కార్మికులకు అన్ని విధాల సేవలు అందించే అవకాశం లభించిందన్నారు. 20వేల మంది కి పైగా అర్టిజన్లు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వారికి సరైన గుర్తింపు లభించకపోగా ఎలాంటి లబ్ధి జరగడం లేదన్నారు. విద్యార్హతలను బట్టి ప్రభుత్వం అర్టిజన్లకు తగిన పోస్టు ఇవ్వాలని(కన్వర్షన్ చేయాలని)డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా అర్టిజన్లకు అన్ని రూల్స్ వర్తింపజేయాలని కోరుతూ పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో యూనియన్ ట్రెజరర్ పీ నాగేశ్వర్‌రావు, ట్రాన్స్‌కో సెక్రటరీ బీ నగేశ్, ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షుడు ముదిక శ్రీనివాస్, సెక్రటరీ బీపీఎస్ మూర్తి, ఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షుడు కే ప్రమోద్‌కుమార్, సెక్రటరీ కే శ్రీనివాస్, జెన్ కో అధ్యక్షుడు పీ రాము, సెక్రటరీ జీ కుమారస్వామి, రాష్ట్ర నేతలు జీ రాందాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సభను సక్సెస్ చేయాలి

తెలంగాణచౌక్, జనవరి18: తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల సభను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ25లక్షలు, అమరవీరుల కుటుంబానికి గుర్తింపు కార్డుతో పాటు ప్రతి నెల రూ.25వేల పింఛన్, రైలు, బస్సు ఉచిత ప్రయాణం, రెండెకరాల భూమి, ఉద్యమకారుల కుటుంబంలో అర్హత ఆధారంగా ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఉద్యమకారుల డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న సభకు ఉమ్మడి జిల్లా నుంచి ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్, రాష్ట్ర నాయకులు ఆనందరావు, సుద్దాల లక్ష్మణ్, రాజయ్య, అనిల్, స్వరూప, లత, తదితరులు ఉన్నారు.

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిప్రసాద్

హుజూరాబాద్ టౌన్, జనవరి 18: హుజూరాబాద్ మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తలకొక్కుల హరిప్రసాద్‌ను (మనీషా ప్రసాద్) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక శిశు మందిర్ పాఠశాలలో శనివారం నిర్వహించిన అసోసియేషన్ సభ్యుల సమావేశంలో అధ్యక్షుడిగా హరిప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, కార్యదర్శి సిరిరవన్న సలహాదారు కేదార్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు మాచర్ల రాజు, ఉపాధ్యక్షుడు యాకుబ్‌అలీ, ప్రధాన కార్యదర్శి దూలం చిరంజీవి, సభ్యులకు హరిప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

అగర్బత్తి ప్యాకెట్లను పరిశీలిస్తున్న డీజీ సౌమ్యమిశ్రా

జిల్లా జైలు సందర్శన

రాంనగర్, జనవరి 18: జైళ్ల శాఖ అదనపు డీజీ సౌమ్యమిశ్రా శనివారం కరీంనగర్ జిల్లా జైలును సందర్శించారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా ఆలయాల నుంచి సేకరించిన పూలతో అగర్‌బత్తులు తయారు చేసే యూనిట్‌ను కరీంనగర్ జిల్లా జైలులో నెలకొల్పారు. అగర్బత్తుల పరిశ్రమను ఐజీ మురళీబాబు, డీఐ జీ సంపత్, కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సందర్శించారు. పరిశ్రమ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలులో ఖైదీలకు అందుతున్న వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడ జిల్లా జైలు సూపరింటెండెంట్ శ్రీనివాస్, జైలర్లు రమేశ్, సంపత్, సిబ్బంది ఉన్నారు.

పీవీ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి

హుజూరాబాద్ టౌన్, జనవరి 18: మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు విగ్రహాన్ని హుజూరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సహకారం అందించాలని పట్టణానికి చెందిన పీవీ సేవా సమితి సభ్యులు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. పీవీ సేవా సమితి అధ్యక్షుడు తూము వెంకటరెడ్డి మాట్లాడుతూ, విగ్రహ ఏర్పాటుకు పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజా సంఘాలు సహకరించాలని కోరారు. ఇక్కడ అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు బీ మనోజ్, తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ ఇండ్లు ఇవ్వాలి

హుజూరాబాద్ టౌన్, జనవరి 18: ప్రజా పాలన ధరఖాస్తులో దరఖాస్తు చేసుకొని పేదలకు కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని బీఆర్ఎస్ 30వ వార్డు అధ్యక్షుడు కేసరి మధుకర్‌రావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఖాళీ స్థలం లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి ఇల్లు కట్టించాలని ఇవ్వాలని, గతంలో కట్టిన డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే కుల గణన సర్వేలో పాల్గొనని వారికి కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన సూచించారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ప్రశ్నిస్తే కేసులా?

- అక్రమ అరెస్ట్‌లకు భయపడేది లేదు
- మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్
- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

హుజూరాబాద్ టౌన్, జనవరి 18: ఎన్నికల హామీలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడమేంటి? ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నేతలు దహనం చేయడాన్ని ఖండిస్తూ, అక్కడే కౌశిక్‌రెడ్డి చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. హామీలు అమలుచేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని చెప్పారు.